నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
15 ఏప్రిల్ 2026

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**-రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**సంగారెడ్డి ఐఐటీలో ఘనంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమం.. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించిన ఎంపీ రఘునందన్ రావు**





**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం):**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో భద్రతా స్పృహను పెంపొందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంది మండల కేంద్రంలోని ఐఐటీ ప్రాంగణంలో రవాణా, రోడ్లు, భవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలను ఇస్తుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఒక కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా కోలుకోలేని దెబ్బ తీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు పాఠ్యాంశాల్లో దీనిని చేర్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రమాదాలకు ప్రధాన కారణమైన 'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రమాద సమయంలో బాధితులను ఆదుకునే వారికి ప్రోత్సాహకాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "అరైవ్-అలైవ్", "రహ-వీర్" పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.
మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, దేశంలో ఏటా 1.8 లక్షల మంది రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఫోన్లలో వీడియోలు తీయడం కంటే, బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం సభికులతో రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారులపై హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, ఐఐటీ విద్యార్థుల నూతన ఆవిష్కరణలను భద్రతా చర్యల్లో భాగం చేయాలని సూచించారు. టీజీఎస్ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి మాట్లాడుతూ, సంస్థ ద్వారా ప్రతిరోజూ 6 లక్షల మందిని సురక్షితంగా చేరవేస్తున్నామని, భద్రతలో తాము ముందున్నామని తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ నిబంధనల ఉల్లంఘనే ప్రమాదాలకు మూలమని హెచ్చరించగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంగారెడ్డిని ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్, ఐఐటీ డైరెక్టర్ మూర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా సాగాలి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సదాశివపేటతో పాటు సంగారెడ్డి అంబేద్కర్ స్టడీ సర్కిల్, పాత బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ విగ్రహాలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రాజ్యాంగ స్ఫూర్తితోనే సమానత్వం సాధ్యం**

నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలోని అణగారిన, పీడిత వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ముందే పసిగట్టి, అందరికీ సమాన హక్కులు కల్పించాలనే సంకల్పంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని



కొనియాడారు. రాజ్యాంగం అందించిన సమానత్వం, న్యాయం అనే స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆయన గుర్తు చేశారు.

**కేసీఆర్ హయాంలో అంబేద్కర్ కు సమున్నత గౌరవం**

గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ పట్ల అపార గౌరవంతో హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల భారీ విగ్రహాన్ని ప్రతిష్టించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే ప్రశంసించారు. అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అంబేద్కర్ విగ్రహానికి సరైన గౌరవం లభించడం లేదని, ఇది ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

దళిత సంక్షేమంపై ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తే, అధికారంలోకి వస్తే 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసే రాజకీయాలు మానుకోవాలని, ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తన వైఖరిని మార్చుకుని, బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు.



## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వలిగొండ, ఏప్రిల్ 14 (నినాదం):**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 3 కే, 5 కే రన్ పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సామాజిక అంతరాలు లేని సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు పాలుపంచుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యుగంధర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ఓయూ పూర్వ విద్యార్థులు దుబ్బ కిషన్, కట్ట శేఖర్, కొంపెల్లి మల్లేష్, వంగాల వెంకన్న, బర్ల బిక్షం, దంతూరి నరసింహ, డాక్టర్ జూకంటి వెంకటేశం, ఎండి సలీం పాషా, రాస వెంకటేశం ముదిరాజ్, కొంపెల్లి కాటం రాజ్, కొంపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చింతపల్లి, ఏప్రిల్ 14 ( నినాదం)**



మండలంలోని తిరుమలాపురం గ్రామంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆ గ్రామ యువకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు ఆధ్వర్యంలో గ్రామ యువకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

**దమ్మపేట,ఏప్రిల్ 14(నినాదం):**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో మంగళవారం పాల్గొన్నారు. ముందుగా కొమ్ముగుడెం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోయం సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు సమాజంలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలనీ కోరారు. అనంతరం అశ్వారావుపేట మండలం కేసప్పగూడెం గ్రామంలో సవలం రాముడు-సురమ్మ దంపతుల కుమారుడు రాఘవయ్య- కనకమహాలక్ష్మి ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన జంటనీ ఆశీర్వధించారు. అలాగే దమ్మపేట మండలం మందలపల్లి లో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తే కీర్తి శేషులు మహాలక్ష్మి వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, తాటి పోతురాజు, పర్వతనేని ప్రసాద్, కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి, ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను బుద్దుల కృష్ణ, అశ్వారావుపేట నియోజకవర్గం యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి తదితరులు ఉన్నారు.



### కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో
## మెరిట్ విద్యార్థినిలకు సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం) :**

నిజామాబాద్ కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మెరిట్ విద్యార్థినిలను సన్మానించారు. ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ లో 962 మార్కులు సంపాదించిన దళిత అమ్మాయి నల్ల భవాని, 957 మార్కులు సాధించిన గైని వైష్ణవి ని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఘన నివాళులర్పించిన రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం)**

డా బి ర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా రంగారెడ్డి నగర్ ,గాంధీ నగర్, అంబేద్కర్ నగర్, సూరారం అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేసి గణంగా నివాళులు అర్పించారు. రంగారెడ్డి నగర్ లో దళిత ఐక్య సంఘాల నాయకులు నర్సింగ్ ఇంట్లో మజ్జిగ స్వీకరించిన మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రభరి నందనం దివాకర్, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, దళిత ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ మేధావి ఘనంగా నివాళులు

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బేగరి యాదయ్య**
**సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్**

**చేవెళ్ల ఏప్రిల్ 14 (నినాదం):**

నేటి యువత అంబేద్కర్ ఆశ అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయాల కోసం కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బేగరి యాదయ్య, సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమరయోధుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) పురస్కరించుకుని చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండల నాగర్ గూడా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా మహనీయుని స్మరించుకుంటూ, వారి త్యాగాలు, సేవలను గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాదయ్య, గ్రామ పెద్దలు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆశాజ్యోతి, మానవతవాది గొప్ప ఆర్థికవేత్త భారతదేశ మొట్టమొదటి న్యాయవాది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, నిష్ణాతులైన ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త. భారతీయ రిజర్వ్ బ్యాంక్ స్థాపనకు మూలమైన 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ' గ్రంథ రచన, మహిళా సాధికారత, కార్మిక హక్కుల (8 గంటల పని దినం) కోసం ఆయన చేసిన కృషి, ఆర్థిక సమానత్వం పట్ల ఆయనకున్న దార్శనికతకు నిదర్శనం అని సూచించారు.. ఈ కార్యక్రమంలో గవర్నర్ సర్పంచ్ బండా స్వరూప మహేందర్ గౌడ్, ఉప సర్పంచ్ వేణుగోపాల్, వడ్డె జంగయ్య రావుల పరమేశ్వర్ ,ముక్తార్ ఆబేద్ అంబేద్కర్ యువజన సంఘం, సలహాదారులు దుర్గేష్ ఉపాధ్యక్షులు బేగారి మైపాల్,కార్యదర్శి కృష్ణ, ప్రధాన కార్యదర్శి నారెగూడెం నరేందర్, క్రాంతి కుమార్ శ్రీనివాస్, బాలరాజ్, రమేష్ సుధాకర్ భాష ప్రవీన్ సలీం గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 14 ( నినాదం):**

నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఈ రోజు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిని డిపోమేనేజర్ కే పండరి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సామజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను వివరిస్తూ అణగారిన వర్గాల హక్కుల కొరకు పొరాడిన వ్యక్తి అని ఘనంగా నివాలులు అర్పించారు. కార్యక్రమములో అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్ )నవీన్ కుమార్ ,ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్ కుమార్, స్టేషన్ మేనేజర్ వి.జి.రెడ్డి, టి. ఐ.త్రి నిర్మల ఉద్యోగులు పాల్గొన్నారు.



## రాజకీయ ప్రత్యర్థులే కానీ వ్యక్తిగత మిత్రులు

**ఒకే వేదికపై కనిపించిన అరుదైన దృశ్యం...**
**విందులో రాజకీయ వినోదం...ఒకే టేబుల్ పై మాజీలు-తాజాలు**

**దమ్మపేట, ఏప్రిల్ 14(నినాదం):**

అశ్వారావుపేట మండలం మొద్దులమడ గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో రాజకీయాలకు అతీతంగా సాన్నిహిత్యం కనిపించింది. కొండరెడ్డి గిరిజన రైతు చిప్పల బాబు రెడ్డి కుమారుని వివాహానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు హాజరయ్యారు. వివాహ విందులో ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఇద్దరు మాజీలు, ఇద్దరు తాజా ప్రజాప్రతినిధులు ఒకే టేబుల్ వద్ద కూర్చొని సరదాగా ముచ్చటిస్తూ భోజనం చేశారు. ముఖ్యంగా మాజీ మంత్రి జలగం ప్రసాదరావుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా కొసరి కొసరిగా కూరలను వడ్డించడం అందరి దృష్టిని ఆకర్షించింది. గత రాజకీయ అనుభవాలను గుర్తుచేసుకుంటూ, నవ్వులు పంచుకుంటూ వారు స్నేహపూర్వకంగా గడిపారు. రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వాలు, శాశ్వత మైత్రులు ఉండవన్న నిజాన్ని ఈ సందర్భం మరోసారి ప్రతిబింబించింది.



## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**చేవెళ్ళ ఏప్రిల్ 14(నినాదం):-**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల పనుల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్, బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతు వాహనాలు నడపరాదని రోడ్డు అనేది అందరిదీ. కానీ నియమం పాటించకపోతే అదే రోడ్డు మన పాలిట యమపాశం అవుతుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 1.5 లక్షల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అంటే ప్రతి 4 నిమిషాలకు ఒక నిండు ప్రాణం గాల్లో కలిసిపోతోంది. ఈ మరణాల్లో 90% నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు నియమాలు తెలియడం కాదు, పాటించడం ముఖ్యం.రోడ్డు మీద హుందాగా, బాధ్యతగా నడపడం మన సంస్కారం వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి చేవెళ్ల సి ఐ భూపాల్ శ్రీధర్ గారు, ట్రాఫిక్ సిఐ సతీష్ మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్,పి ఏ సి ఎస్ చైర్మన్లు,సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ మూడు కోతుల చౌరస్తాలో పునర్జన్ ఫౌండేషన్ తరపున మజ్జిగ పంపిణీ

**ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ మూడు కోతుల చౌరస్తాలో పునర్జన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొని మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగం, ఇంద్రా, ఆలేటి శ్రీనివాస్, వాసు, మురళి, రమేష్, అంజాద్, అరవింద్, తులసి దాస్, మేడ శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, బిక్కన్ షా, సుబ్బు, మహేష్, మధు, రఫాత్, రమ, గోలి శ్రీనివాస్, వరలక్ష్మి , శ్రీదేవి, రాజి రెడ్డి, లడ్డు, మల్లికార్జున్, రాములు నాయక్, ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి వేసవి కాలంలో శరీరానికి చల్లదనం కలిగించేలా సేవా కార్యక్రమం నిర్వహించారు.



## గడియ గౌరారంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**చింతపల్లి, ఏప్రిల్ 14 ( నినాదం)**

మండలంలోని గడియ గౌరారం గ్రామంలో పగిల్ల యాదమ్మ పాపయ్యక చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో ఆ గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదిరాళ్ళ కృష్ణయ్య, వార్డు సభ్యులు నాగమల్ల కవిత గిరి, తంగెళ్ళ ముత్యాలి జంగయ్య, కంబాలపల్లి మహేశ్వరి శేఖర్, పున్న భీమేష్, సంఘ బంధం మండల చైర్మన్ మానుపాటి మమత, శ్రీహరి, ఎస్కే మస్తాన్, రమేష్, నరేష్, శివకృష్ణ, శీను,తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ నగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పుప్పాల భాస్కర్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఉమ్మడి సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దళిత సంఘాల నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు నేడు అణగారిన వర్గాలకు రక్షణ కవచంలా ఉన్నాయని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఫిరోజ్, సాధన స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, లీగల్ సెల్ నాయకులు చికిలె మధు బాబు, రాంబాబు, కిరణ్ సాగర్, విఠల్, శివ కుమార్, ముకుంద రావు, రవికుమార్, బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ అంబేద్కర్ జయంతి సభకు తరలిన బిఎస్పి నాయకులు

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 14 (నినాదం);**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభకు భీమదేవరపల్లి మండలం నుంచి బిఎస్పి నాయకులు, మహిళా కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండల బిఎస్పి అధ్యక్షుడు బుసుమల్ల రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమూహంగా కరీంనగర్‌కు చేరుకున్నారు. సభలో రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, బహుజనుల హక్కుల సాధన కోసం కట్టుబడి పనిచేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సభతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని నాయకులు తెలిపారు.

## దివ్యాంగ మైనర్ బాలికపై అత్యాచారం

**నలుగురిపై కేసు నమోదు**

**భీమదేవరపల్లి ఏప్రిల్14 (నినాదం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ దివ్యాంగ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడు శివతో పాటు అతనికి సహకరించిన అతని స్నేహితులు మణికంఠ, వేణు, టోనీపై కూడా కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, మల్లారం గ్రామానికి చెందిన వీరందరూ ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధిత బాలికపై జరిగిన ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ విషయమై ముల్కనూర్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ, నిందితులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
15 ఏప్రిల్ 2026


# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం

## మంత్రి దామోదర్ రాజనర్సింహ.. సంగారెడ్డిలో ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం):**

భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. మంగళవారం బాబాసాహెబ్ 135వ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని మంత్రి కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం బాబాసాహెబ్ ఆశయాలకు కట్టుబడి పని చేస్తోందని, అణగా



రిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని ఆయన కోరారు. సమాజంలోని అసమానతలను తొలగించి, అందరూ గౌరవప్రదంగా జీవించేలా చేయడమే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అలాగే మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది.

# రామచంద్రాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

**రామచంద్రాపురం, ఏప్రిల్ 14, (నినాదం)**

భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రామచంద్రాపురం ప్రధాన రహదారిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, అలాగే భారతీ నగర్ విభాగంలోని మ్యాక్ సొసైటీ ఈఎస్ఐ రహదారి మరియు కాలనీలలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బాధ్యులు ఆదర్శ్ రెడ్డి మరియు మాజీ నగర సేవకురాలు (కార్పొరేటర్) సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంబేద్కర్ గారి గౌరవార్థం 125 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విగ్రహాన్ని మూసివేసి ఉంచడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ నగర సేవకులు తొంట అంజయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, భాస్కర్ ముదిరాజ్, అప్పల భాస్కర్, రాములు, శ్రీకాంత్ రెడ్డి, ఐలేష్ యాదవ్, సురేందర్, సంపత్ గౌడ్, విఠల్ రెడ్డి, రమేష్, వెంకట్ రెడ్డి, జాకిర్, నరేష్ పాల్గొన్నారు. అల్పసంఖ్యాక వర్గాల నాయకులు అజీముద్దీన్, కుతుబుద్దీన్ తదితరులు తమ నివాళులర్పించారు.దుర్గాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కళ్యాణి, సభ్యులు సుజాత, నిర్మల, జ్యోతి మరియు మ్యాక్ సొసైటీ నిర్వాహకులు సలీం, నందగోపాల్, రామారావు, దుర్గారెడ్డి పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ఆయన నినాదాలతో పరిసరాలను మారుమోగించారు.





# తెల్లాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

## నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్

**రామచంద్రపురం , ఏప్రిల్ 14, (నినాదం):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ పలు ప్రాంతాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వినమ్రంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొల్లూరి భరత్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు."పేద, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, బాబాసాహెబ్ చూపిన మార్గంలో విద్యను ఆయుధంగా మలుచుకుని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, ఎల్ రవీందర్, సుధాకర్ రెడ్డి, గుల్లి సుదర్శన్, ఉప్పరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ట్రాఫిక్ సీఐ అప్పాల నాయుడు, ఎస్.ఐ మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ వేడుకల్లో అంబేద్కర్ సంఘం నాయకులు మరియు తెల్లాపూర్ జిహెచ్ఎంసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమ్మర్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఏప్రిల్ 14(నినాదం)**



గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈఎంఆర్ఎస్ లో స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ యువతకు మంచి అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెచ్చు ఈదప్ప, మడకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకల్లో సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గం ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ,వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంస్థలో జాయింట్ సెక్రటరీగా నియామకం

**మల్హర్ ఏప్రిల్ 14 (నినాదం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లానేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ & యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థలో లింగన్నపేట శ్రీనాథ్, జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. జిల్లాలో సంస్థ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ఆయనకు బాధ్యతలు అప్పగించారు.దేశవ్యాప్తంగా అధికార పరిధి కలిగిన ఈ సంస్థలో బాధ్యతలు చేపట్టిన శ్రీనాథ్, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలనలో చురుకుగా పనిచేస్తానని తెలిపారు.ఈ నియామకంపై స్థానిక ప్రజలు, స్నేహితులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## దక్షిణాది ఉనికిని దెబ్బతీసేందుకే

# నియోజకవర్గాల పునర్విభజన కుట్ర: జగ్గారెడ్డి

## బీఆర్ఎస్ నేతలకు కామన్ సెన్స్ లేదు

## మంత్రి పొంగులేటిపై హరీష్ రావు ఆరోపణల్లో పస లేదు

## పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం):**



రాబోయే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన ఆందోళన అక్షర సత్యమని, ఇది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ఉనికిని దెబ్బతీసే కుట్ర అని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే తెలంగాణ సహా అన్ని దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మంత్రులు ఈ విషయంలో ఏమీ చేయలేరని, కాంగ్రెస్‌లో ఉన్న స్వేచ్ఛ ఆ పార్టీలో ఉండదని విమర్శించారు. బండి సంజయ్ మాటలకు విలువ లేదని, ఆయన కేవలం విమర్శలకే పరిమితమైన నేత అని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై హరీష్ రావు చేస్తున్న భూదందాల ఆరోపణల్లో వాస్తవం లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి, పటాన్‌చెరు పరిధిలో పొంగులేటి ఎక్కడా భూ అక్రమాలకు పాల్పడలేదని తాను సర్టిఫికేట్ ఇస్తున్నానని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో పటాన్‌చెరులో ఎవరు దందాలు చేశారో తనకు తెలుసని, మళ్ళీ ఆరోపణలు చేస్తే వారి చిట్టా బయటపెడతానని హెచ్చరించారు. అలాగే మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు వారి అవగాహన రాహిత్యాన్ని సూచిస్తున్నాయని, ప్రభుత్వ టెండర్ల ప్రక్రియ తెలియకుండా మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు ఇద్దరూ ఓసీలే ఉన్నప్పుడు నోరు మెదపని వారు, ఇప్పుడు సామాజిక సమీకరణాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ అంతర్గత విషయాలపై స్పందిస్తూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లోలో తన పేరును పీసీసీ చీఫ్ గా ప్రస్తావించారే తప్ప అది పెద్ద చర్చ కాదని స్పష్టం చేశారు. ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ పేరును ప్రతిపాదించింది తానేనని, రెడ్లందరూ మద్దతు తెలపడం వల్లే ఆయన ఆ పదవిలో ఉన్నారని గుర్తు చేశారు. కేబినెట్ విస్తరణపై తన అభిప్రాయాన్ని చెబుతూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కొనసాగిస్తూనే రాజగోపాల్ రెడ్డిని కూడా కేబినెట్ లోకి తీసుకోవాలని ముఖ్యమంత్రికి సూచిస్తానన్నారు. తన భార్య నిర్మల జగ్గారెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారని వెల్లడించారు. సుమారు 104 రోజుల తర్వాత గాంధీ భవన్ కు వెళ్తున్నట్లు తెలిపిన ఆయన, ఈ నెల 30న లేదా మే నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటనకు వస్తారని, నియోజకవర్గ అభివృద్ధిపై నివేదిక ఇప్పటికే సిద్ధం చేశామని వివరించారు.



# పడకల్ గ్రామంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

## ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 14 (నినాదం)**

తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వడకపల్లిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాల ఆవిష్కరణ

**అమీన్పూర్, ఏప్రిల్ 14(నినాదం)**

మహనీయుల జీవితాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చిన్న వయస్సు నుంచే అనేక కష్టాలు, వివక్షలను ఎదుర్కొన్న అంబేద్కర్, విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావచ్చని ప్రగాఢంగా నమ్మిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేశారని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో విశిష్ట స్థానం పొందిందని తెలిపారు. ప్రస్తుతం యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి, విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.దేశ చరిత్రలో అజరామరుడైన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవితం దేశభక్తి, ధైర్యం, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. స్వరాజ్య స్థాపన లక్ష్యంగా ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచులు లలిత మల్లేష్, భాస్కర్ గౌడ్, పాండు, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు రాంరెడ్డి, పుర ప్రముఖులు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా

# బాధ్యతలు స్వీకరించిన డా.నాగమోహన్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం) :**



ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ఫోరెన్సిక్ హెచ్ వోడి ప్రొఫెసర్ డా.నాగమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ఉన్న నాగమోహన్ కు ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ గా నియమిస్తూ డీఎంఈ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెల్సిందే. నిజామాబాద్ ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేసిన శ్రీనివాస్ స్థానంలో నాగమోహన్ ను నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. డా.నాగమోహన్ ను మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది నాగమోహన్ ను కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జనరల్ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు.

## డా.అంబేద్కర్ జయంతి వేడుకల్లో

# ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 15 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని బోరవెల్లి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. యువత అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఉద్యోగస్తులు, తమ విధులు నిర్వర్తిస్తూనే బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడాలని ఆయన కోరారు ఆయన కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాలకు మాత్రమే చెందినవాడు కాదు ఆయన అందరివాడని అంబేద్కర్ గారి వల్లే మనకు ఈ పదవులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# గరిడేపల్లి నరసయ్య మృతి బాధాకరం

## సర్పంచ్ గోపతి లలితమ్మ

**కోదాడ,ఏప్రిల్ 14(నినాదం):**

గరిడేపల్లి నరసయ్య మృతి బాధాకరమని సర్పంచ్ గోపతి లలితమ్మ అన్నారు.మండల పరిధిలోని అమీనా బాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి నరసయ్య (70) అనారోగ్యంతో మృతి చెందారు.ఈ మేరకు నరసయ్య ప్రార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గ్రామంలో సుపరిచితుడిగా అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యతగా పిలిచేవాడని అన్నారు.వృత్తిరీత్యా చాకలిగా గ్రామంలో తను చేసిన సేవలు మరువలేనివన్నారు.ఆమె వెంట 1వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచంద్రరావు ఉన్నారు.



# ఇస్మాయిల్ ఖాన్ పేటలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం):**

భారత రాజ్యాంగ శిల్పి, దేశ తొలి న్యాయ శాఖ మంత్రి, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జంగిలి శంకర్ నేతృత్వంలో గ్రామంలో భారీ ర్యాలీని చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇస్మాయిల్ ఖాన్ పేట సర్పంచ్ బక్క మంజుల బలరాం, ఉపసర్పంచ్ స్మిత శ్రీధర్, వార్డు సభ్యులు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాసుల నరసింహ రామ శర్మ, అంగడిపేట వీరేశం ప్రసంగిస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ తన బాల్యంలో ఎదుర్కొన్న అవమానాలు, కష్టాలను వివరిస్తూ, అవే తనను సమాజంలో మార్పు కోసం ఎలా పురికొల్పాయో గుర్తు చేశారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ మనోహర్, మాజీ సర్పంచ్ గోనెల రఘు, మోహనరావు, జంగిలి లక్ష్మీనారాయణ, అంజయ్య, గోవర్ధన్, దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, బత్తినీ కృష్ణ, విజయ్, ఎస్.శంకర్, నాగేష్, విష్ణువర్ధన్, లక్ష్మణ్, ఈశ్వరపుర హిందూ ఉత్సవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ రచయిత అంబేద్కర్ జయంతి వేడుకలు

**కీసర, ఏప్రిల్ 14, ( నినాదం)**



ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ లో రాజ్యాంగ రచయిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాగారం అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు , నాగారం మాజీ వార్డ్ నెంబర్ సాయినాథ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, అన్నం రాజు శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, ఆల్ కాలనీ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ప్రవీణ్ రాజు, బోర్ వెల్ కుషాయిగూడ జూన్ ప్రెసిడెంట్ కందడి శ్రీనివాసరెడ్డి, రెడ్యానాయక్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ యూత్ జిల్లా అధ్యక్షుడు భద్రు నాయక్, జి సాయిలు, ఉమా శంకర్ గౌడ్, సాయి సంపత్, అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం) :**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అదనపు డి.ఎం.ఈ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. కృష్ణ మోహన్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. వి. నాగమోహన్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, అడ్మిన్ సూపరింటెండెంట్ పెదోళ్ల నాగరాజు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు దేశానికి అంబేద్కర్ చేసిన అమూల్యమైన సేవలకు భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన పోషించిన పాత్రకు గాను బి. ఆర్. అంబేద్కర్ ను స్మరించుకున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల పరిపాలనా సిబ్బంది, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పారిశుధ్య సిబ్బంది ఈ వేడుకలలో చురుకుగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణల ఆదర్శాలను చాటింది.

## రిసెప్షన్ వేడుకకు హాజరైన లింగాల కమల్ రాజ్,

# తాటికొండ వెంకటేశ్వరరావును పరామర్శించిన లింగాల

**మధిర, ఏప్రిల్ 14 (నినాదం):**





మధిర మండలం నాగవరప్పాడు గ్రామ మాజీ సర్పంచ్ మొరబోయిన ప్రసాద్ తమ్ముడు మురళి దంపతుల కుమార్తె రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ మధిరనియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు. అనంతరం మాటూరుపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ వెంకటేశ్వరరావు స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, సిద్దినేని గూడెం మాజీ సర్పంచ్ వేమిరెడ్డి నాగిరెడ్డి, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొగ్గుల వీరారెడ్డి, నాగవరప్పాడు మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వర రావు, మాటూరు పేట మాజీ సర్పంచ్ వెంకయ్య, నాయకులు తోట రామారావు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
15 ఏప్రిల్
2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన
# భారతీయ జనతా పార్టీ నాయకులు

### నున్నా రవికుమార్..



**పాలేరు ఏప్రిల్ 14( నినాదం) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపుమేరకు పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అనేక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ వారికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది. భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు 1956 అక్టోబరు 29 నాడు నాగపూర్ లో తలపెట్టిన బౌద్ధ ధర్మ దీక్షా సదస్సులో అంబేద్కర్, 5,00,000ల అనుచరులతో బౌద్ధ ధర్మమును స్వీకరించాడు. ముందుగా త్రిశారణం, పంచాశీల స్వీకరించి అతనితో వున్నా 5 లక్షల మందికి 22 ప్రతిజ్ఞలతో బౌద్ధ ధమ్మముని ఉపదేశించాడు. గాంధీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు.నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరి పోసింది. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు. అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 1956 డిసెంబరు 6 న మహాపరి నిర్వాణం చెందాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళు లర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న,అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం అన్నారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్



**మంచిర్యాల, ఏప్రిల్14 (నినాదం):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎంముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతిని పుష్కరించుకోని జెండాను ఎగరవేశారు. అనంతరం జీఎం కార్యాలయం ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి జీఎంతో పాటు ఎస్‌ఓటూ జీఎం ఇతర అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు గోషిక మల్లేషం, యుగంధర్ సాయి .. బుద్ధవందనం, పంచశీల పఠనం నిర్వహించారు. అనంతరం జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటానికి జీఎం పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. అంబేద్కర్ గారి విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన సింగరేణి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భారత రాజ్యంగ ప్రవేశికను అందరి చేత పఠింపచేసిన చిన్నారులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అంటరానితనం నిర్మూలనకు కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఒక గొప్ప సంఘ సంస్కర్త అణగారిన, దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం . సత్యనారాయణ గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైద , ఉద్యోగుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , ఎస్సీ లైజన్ ఆఫీసర్ శ్రీ ఆనంద్ కుమార్ ,డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం(పర్సనల్) శ్రీ అనిల్ కుమార్, ఎస్టీ లైజన్ ఆఫీసర్ శ్రీ గుండే రావు సీనియర్ పీఓ సురేందర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిక్సూచి



**మంచిర్యాల ఏప్రిల్ 14,(నినాదం) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బి. సి. సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇన్చార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వివిధ బిసి సంఘాల నాయకులతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడమే కాకుండా సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల, మత, వర్ణ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా దేశ పౌరులుగా అందరూ సమానమైన అని తెలుపుతూ రాజ్యాంగ రచన చేశారని, విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆనాటి సమాజంలోని అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి, సమాన అవకాశాల కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. మన దేశ రాజ్యాంగం వివిధ దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, తద్వారా నేడు దేశ పరిపాలన సులభతరమైందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు రాజ్యాంగం ప్రకారమే జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, స్వేచ్ఛగా జీవించే హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని తెలిపారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్ పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన గీతాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు అందరినీ అలరించాయి. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### భైంసా మండల్ కోతలుగాంలో
## అంబేద్కర్ జయంతి వేడుకలు





**నిర్మల్ ప్రతినిధి, భైంసా ఏప్రిల్ 14 (నినాదం):** భైంసా మండ లం కోటలగావ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సట్ల భూమేష్, ఉప సర్పంచ్ గజేందర్ మాజీ ఎంపీపీ. పి రామచంద్రారెడ్డి , గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు సభ్యులు మాట్లాడుతు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులు . గౌతమ్, ఆనంద్ బోతే, వి ఏ ఓ . లక్ష్మణ్ , గ్రామ ప్రజలు కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బీఎంఎస్ ఆధ్వర్యంలో
## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మంచిర్యాల, ఏప్రిల్ 14 (నినాదం):** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయం వద్ద నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని వర్గాలు అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అంబేద్కర్ గారు న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అని పేర్కొన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుని సేవలు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ బీ ఎం ఎస్ శ్రేణులు భూశీపల్లి రమేష్ నీరటి సురేష్ కుమార్ కానవేన స్వామి మిట్టపల్లి మొగిలి తదితరులు హాజరైనారు.

## సురక్షిత ప్రయాణం కోసం "అరైవ్ అలైవ్" కార్యక్రమం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో "అరైవ్ అలైవ్" పేరుతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ డి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కౌటాల అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టారు. అనంతరం కౌటాల, ముత్తంపేట గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు."అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందిస్తూ, "సురక్షిత ప్రయాణం – సురక్షిత జీవితం" అనే సందేశాన్ని విస్తృతంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి వ్యాస రచనలో
## మెరిసిన విద్యార్థిని శ్రావ్య

అభినందించిన హాస్టల్ వార్డెన్ మాధవి ..

మంత్రులు సీతక్క,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లచే ఫస్ట్ ప్రైజ్ అందుకున్న విద్యార్థిని



**సుల్తానాబాద్, ఏప్రిల్ 14(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్సి గర్ల్స్ హా స్టల్ కి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సుం దవేని శ్రావ్య మహనీయుల జయంతులు రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలో తమ ప్రతిభను ని రూపించుకున్నది. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూ లు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ ల జయంతులను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా మ హనీయుల జయంతులు రాష్ట్ర సాయి వ్యాసరచన పోటీలో బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవ న్ రామం ల ప్రభావం మారిన బడుగు వర్గాల బ్ర తుకు చిత్రం అనే అంశంపై ఎస్. శ్రావ్య రాష్ట్రస్థా యిలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లచే రెండు వేల నగతు తో పాటు జ్ఞాపక అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రావ్యను హాస్టల్ వార్డెన్ మాధవి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### ఘనంగా నిర్మల్‌లో డాక్టర్ బి.ఆర్
## అంబేద్కర్ జయంతి వేడుకలు





**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం):** భారతదేశ చరిత్రలో డాక్టర్ అంబేద్కర్ ఒక మహానుభావుడు మాత్రమే కాదు, సమానత్వానికి ప్రతీక, న్యాయానికి ప్రతినిధి, సామాజిక మార్పుకు మార్గదర్శి అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని మీని ట్యాంక్ బండ్, గొల్లపెట్ కాలనిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరిరావు, గ్రంథాలయ చైర్మన్ అర్జుమాంద్ అలీ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.స్థానికులతో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలి. కుల, మత, భేదభావాలు లేకుండా అందరూ సమానంగా ఎదగాలని ఆయన రచించిన భారత రాజ్యాంగం మన దేశానికి ఎంతో బలమైన పునాది అన్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో కూడా ఆయన ఆలోచనలు చాలా ప్రాముఖ్యమైనవని,నేటి యువత చెడు మార్గాలు, దురలవాట్లకు ఆకర్షితులు కాకుండా అంబేద్కర్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, చదువు ద్వారా ఎదిగి సమాజానికి సేవ చేయాలన్నారు.. మన హక్కులను కాపాడుకోవడం మాత్రమే కాదు, ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని తెలిపారు. ఈ కాయక్రమంలో కౌన్సిలర్లు, గొల్లపేట్ అంబేద్కర్ సంఘ నాయకులు, మైనారిటి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు కృషి చేస్తా...

అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా పనిచేయాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే
చింతకుంట విజయ రమణారావు

ఘనంగా అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**సుల్తానాబాద్, ఏప్రిల్ 14(నినాదం):** ఇచ్చిన మాటకు కట్టుబడి 50 లక్షలు రూపాయ లతో ఐర్లాండ్ అభివృద్ధి పనులు ప్రారంభం అవు తాయని, అంబేద్కర్ కాంస్య విగ్రహానికి దాతలు ముందు కు రాకపోతే తానే కాంస్య విగ్రహాన్ని ఏ ర్పాటు చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చా రు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత భా రతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకలకు ము ఖ్య అతిథిగా ప్రభుత్వ ఎమ్మెల్యే విజయరమణా రావుకు ఘన స్వాగతం లభించింది. ముందుగా పంచశీల జెండా ఆవిష్కరణ అనంతరం అంబేద్క ర్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ క మిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో అధికారి కంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పా టుపడాలని సూచించారు. రానున్న అంబేద్కర్ జయంతి వరకు సుల్తానాబాద్ లో ఐర్లాండ్ నిర్మా ణంతోపాటు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తహ సిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, తొ ర్రి కొండ ప్రభాకర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, కల్వల శంకరమ్మ ఓదెలు, ఉట్ల వర ప్రదీప్, గాజుల రాజ మల్లు, చింతల రాజు, కందునూరి సమత కుమా ర్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజు ల రవీందర్, అమ్మిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తి రుపతి, టిపిసిసి మెదక్ జిల్లా అబ్జర్వర్ ఉట్ల వర ప్రసాద్, సర్పంచులు కోదాటి సాయికిరణ్,గుండే టి దేవేందర్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యా తరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చి లుక రాజేశం ఆరేపల్లి రాహుల్ ఆరెపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యా తరి శ్యాంసుందర్ కడారి సునీల్ కల్లేపల్లి జానీ చిలుక సతీష్ బొల్లం లక్ష్మణ్ కోడి కనుకయ్య ముఖ్య సలహాదారు సంకెనపల్లి లక్ష్మణ్, న్యాయ సలహాదారులు కోడం అజయ్, రుద్రారపు నరసయ్య, కోశాధికారి అర్నకొండ న ర్సయ్య, ఆసంపల్లి వాసు, మొలుగూరి అంజయ్య గౌడ్, క్యాదాసి చంద్ర మౌళి,న్యాతరి శ్రీనివాస్, తి ప్పారపు దయాకర్, కల్లేపల్లి దేవేందర్, తోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ సంఘ నాయకులు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
15 ఏప్రిల్ 2026


## మొక్కజొన్న కొనుగోళ్లు మందగించి రైతుల ఆవేదన

### నిలిచిన లారీలు -- సౌకర్యాల లేమితో ఇబ్బందులు



**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా బెల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం రైతులకు ఆశలు కలిగించినప్పటికీ, ప్రస్తుతం ఇబ్బందులకు దారితీస్తోంది. కనీస మద్దతు ధర రూ.2400గా ప్రకటించినా, ఆ ధరకు కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాదాపు 15 రోజులుగా కేంద్రం కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు కేవలం రెండు లారీలు మాత్రమే కొనుగోలు చేయగా, మరో 7--8 లారీల మొక్కజొన్న కేంద్రం వద్దే నిలిచిపోయింది. అధికారులు సమయానికి రాకపోవడంతో రైతులు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రత పెరుగుతుండగా, అకాల వర్షాల ముప్పు కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. పంట నాణ్యత తగ్గిపోతుందనే భయం వారిని వెంటాడుతోంది.ప్రారంభంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేసి, కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరుతున్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఘనంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**అశ్వాపురం, ఏప్రిల్ 14 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సూర్య ప్రకాష్, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ అశోక్ రెడ్డి, యూడీసీ పద్మ, ఎంఈఓ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రచించిన భారత రాజ్యాంగం వల్ల దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాడిద మహేష్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం అనే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా ప్రోత్సహించేలా సాగింది.

## మహనీయుడికి ఘన నివాళులు



**పాలేరు ఏప్రిల్ 14( నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మండలం లోని వివిధ గ్రామాలలో పంచాయతీ, ఆయా పార్టీల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలను వివరించారు. ఆచార్లగూడెం లో సర్పంచ్ కొలికపోంగు ఉప్పలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనాయిగూడెం లో దళిత సంఘాల ఆధ్వర్యంలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లిలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు,ఎస్సై సంతోష్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు. బట్టపోతుల.ప్రకాషం, కడియాల నరేష్.వివిధ పారీల నాయకులు తదితరులు నేలకొండపల్లిలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, ఎస్సై సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందరావు, బట్టపోతుల ప్రకాషం, కడియాల నరేష్,. వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధిగా నియామక పత్రం అందజేత



**పాలేరు ఏప్రిల్ 14( నినాదం):** మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,లోక్ సభ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్,మట్ట రాగామయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గా నియామక పత్రాన్ని బచ్చలికూరి నాగరాజు అందుకున్నారు.

# కొత్తూరులో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కొత్తూరు గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జై భీమ్ యువజన పొదుపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది. ఉదయం నుంచే గ్రామస్తులు భారీగా చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి, అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. కార్యక్రమం మొత్తం "జై భీమ్" నినాదాలతో మారుమోగింది. సంఘం అధ్యక్షులు కందికట్ల వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రసంగిస్తూ, అంబేద్కర్ సమాజానికి అందించిన రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మేడిపల్లి శంకర్, కోశాధికారి జెర్రిపోతుల అజయ్ కుమార్, సభ్యులు అంకేశ్వర రఘుపతి, జిల్లా శ్రావణ్ కుమార్, మట్టపల్లి శివ, భాష పాక రాజేష్ పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు, మాజీ జడ్పీటీసీ ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, కొత్తూరు సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ దాసరి రమేష్, రంగాపురం సర్పంచ్ పిండి అనూష కుమార్ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉప సర్పంచ్ అరె సంపత్, కార్యదర్శి మట్ట స్రవంతి, పాలకవర్గ సభ్యులు చలిగంటి మల్లికార్జున్, నాయకులు ఎస్.కె. ముస్తఫా, కందుల సాంబయ్య, పల్నాటి శ్రీనివాస్, జెర్రిపోతుల కుమారస్వామి, కోరే రాములు, నాళం ఉపేందర్, నాలం రాజు, డాక్టర్ అంకుషావలి, నాంచారి కుమారస్వామి, బాలుగు మల్లేష్ తదితరులు హాజరయ్యారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామంలో కనిపించిన ఐక్యత, అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవాన్ని స్పష్టంగా ప్రతిబింబించింది.

## మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





### సమానత్వం, సామాజిక న్యాయం

### సందేశాలతో గ్రామాలు మార్మోగిన వేడుకలు

**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను,స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణపై నాయకులు, ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మూడుచెక్కలపల్లి గ్రామంలో సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. రంగాపురం గ్రామంలో సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన హక్కులు ప్రతి పౌరుడికి రక్షణ కవచంలాంటివని, అన్యాయం, అసమానతలను ఎదుర్కొనే శక్తి అదే అని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడిస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె. రామూర్తి, పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ధర్మరావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముశ్కె పోషాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇప్ప స్వరూప రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఇతర గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యతపై అంబేద్కర్ చూపిన మార్గం ఎల్లప్పుడూ ప్రాసంగికమని నాయకులు పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు జయంతి వేడుకలను నిర్వహించడం గ్రామీణ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. యువతలో చైతన్యం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు,ఉపయోగకరంగా మారుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## మండలంలో చలివేంద్రాల ఏర్పాటు వేగం

### ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం -- సర్పంచ్‌ల ముందడుగు



**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు చేపడుతున్నారు. స్థానిక సర్పంచ్‌లు ముందుండి చేపడుతున్న ఈ చర్యలు గ్రామ ప్రజలకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.దస్తగిరిపల్లి గ్రామంలో సర్పంచ్ పులి రమేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండల కారణంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు శుభ్రమైన తాగునీటిని అందుబాటులో ఉంచడం ద్వారా ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి శ్రవణ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ సిబ్బంది, స్థానిక నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.రంగాపురం గ్రామంలో సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ సీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సిబ్బంది, నాయకులు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎవరూ దాహార్తితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలో ఇలాంటి ప్రజాహిత చర్యలు కొనసాగుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కలుగుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





### ర్యాలీలు, నివాళులతో నల్లబెల్లిలో ఉత్సాహ వాతావరణం

**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీలు నిర్వహించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా,జరుపుకున్నారు.నల్లబెల్లి బస్టాండ్ ఆవరణతో పాటు నారక్కపేట జాతీయ రహదారి 365 వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ, అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం కృషి చేసి మహానుభావుడని, ఆయన ఆలోచనలు దేశానికి దిక్సూచిలా నిలిచాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.దళితుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందని, అంబేద్కర్ అభయ హస్తం ,వంటి పథకాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం నారక్కపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన వాటర్ ట్యాంకర్‌ను సర్పంచ్ దండెం సంపత్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కొత్తపల్లి కోటి లింగాచారి, గందే శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, సూరబోయిన రాంబాబు, మాజీ సర్పంచ్ నానె బోయిన రాజారామ్ యాదవ్, వైనాల వీరస్వామి, జన్ను జయరావు, ఓదెల రవి, క్యాతం శ్రీనివాస్, తిప్పారపు రాంబాబు, సట్ల శ్రీనివాస్ గౌడ్, పాండవుల రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, పరికి కోర్నెల్, కనకం నవీన్, నాగెల్లి అనిల్, బట్టు సాంబయ్య, జక్కుల స్వామి, పెద్దబోయిన రాజన్న, మంద రాజన్న, ఎం.డి. నన్నే సాహెబ్, వెనుకతాళ్ల రవి, యువ నాయకులు మేడిపల్లి రాజు, వైనాల మధు, ఎం.డి. సద్దాం, మాటూరి హరీష్, పోడేటి సాగర్, మొట్టే గణేష్, ముట్నేని చంద్రశేఖర్, కనకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల అమలులో మోదీ ప్రభుత్వం ముందంజ

### అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**నల్లబెల్లి, ఏప్రిల్ 14 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం భారత రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, ప్రజలతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గం దేశానికి శాశ్వత మార్గదర్శకమని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలన్న బాబాసాహెబ్ సంకల్పాన్ని ప్రధాని మోదీ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదంతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. సామాజిక సాధికారత, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాలు, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి చర్యలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని చెప్పారు. అంబేద్కర్ సేవలను గుర్తిస్తూ భారతరత్న పురస్కారం ప్రదానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. మహనీయుల ఆశయాలను అమలు చేయడమే వారికి నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, మండల కార్యదర్శులు ఓదెల అశోక్, పున్నం కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లే పర్వతాలు, ఎస్సీ మోర్చా నాయకుడు జన్ను మధు, యువ మోర్చా నాయకుడు తిమ్మాపురం శివ, ఓబీసీ మోర్చా నాయకుడు ములుక రాజేష్, బూత్ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్, కొనకటి సుధాకర్, బల్ల రాజు, ఈర్ల రవి, పార్టీ నాయకులు మార్తా రవీందర్, దొమ్మటి బచ్చలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్





**ఎల్ బినగర్, ఏప్రిల్ 14 (నినాదం):** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల అవసరాలు తెలుసుకోని వాటిని తీర్చేవాడే నిజమైన నాయకుడు అవుతాడని అన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసిన శంకర్ యాదవ్ ను ఆయన అభినందించారు. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని... కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శంకర్ యాదవ్ మాట్లాడుతూ..వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. 3 నెలల పాటు ఇక్కడ మజ్జిగ, చల్లని త్రాగునీరు లభిస్తాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నల్లెంకి దన్ రాజ్ గౌడ్, చిక్కుళ్ల శివ ప్రసాద్, యం ఐ. గుల్షన్, సురేష్ రెడ్డి, కళ్యాణ్, నరి ముదిరాజ్, భాస్కర్, రంజిత్, కరీం అరుణ, సంగీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**

ఎల్ బినగర్, నినాదం: రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్ సరూర్నగర్ కూరగాయల మార్కెట్ లోని టీఎన్జీవో అనుబంధ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల రాష్ట్ర కార్యాలయంలో టీఎన్జీవో మార్కెట్ కమిటీ ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిలుక నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని, సమాజాన్ని జ్ఞానం వైపు నడిపిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, టిఎన్జీవో మార్కెట్ కమిటీ ఉద్యోగుల ఫోరం సెక్రటరీ ముకరం, సంతోష్ సెంట్రల్ యూనియన్ సెక్రటరీ, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, నరేష్, శ్యాం రావు, సురేందర్ రెడ్డి, సూర్య, చందర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
15 ఏప్రిల్
2026


# బోడంగ్‌పర్తిలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ





### అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**మునుగోడు, ఏప్రిల్ 14 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, చండూర్ మండలం బోడంగ్‌పర్తి గ్రామంలో, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన ప్రభాకర్ రెడ్డి ని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ గారి ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి, సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మునుగోడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, పాఠశాలల అభివృద్ధి వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. బోడంగ్‌పర్తి సహా పరిసర గ్రామాల అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ ,మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అయిజలో భారీ ఎత్తున బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వందల మందితో ర్యాలీ



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 14 (నినాదం) :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఐజ పట్టణంలోని ఎస్సీ కాలనీ నుండి యువకులు భారీ చేపట్టారు. ఈ ర్యాలీ సంత బజారు, పాత పోలీస్ స్టేషన్, పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు చేరి అక్కడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించారు. ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, విద్యావంతులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా అందరు వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 4 వ వార్డు కౌన్సిలర్ జ్యోతి గజ్జి దేవరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అక్రమంగా నిల్వఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

### 10.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 14, (నినాదం):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ రూరల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి దామరగిద్దకు చెందిన సబేరా బేగం ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి డిటి పంచనామా నిర్వహించి, సబేరా బేగం పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేసే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, రవాణా చేయడం లేదా ఇతరులకు విక్రయించడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి అక్రమాల గురించి సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్ఐ తెలిపారు.

# పట్టణంలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం!

### 31వ వార్డులో పరిస్థితి అధ్వానం

### భారత్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్త

### కాలువలు మూసుకుపోయి ఆరోగ్య సమస్యల భయం





**కోదాడ, ఏప్రిల్ 14:** పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో కోదాడ పట్టణంలోని 31వ వార్డులో పారిశుధ్య పరిస్థితులు దారుణంగా మారడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. భారత్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో చెత్త పేరుకుపోవడం, కాలువలు మూసుకుపోవడం వల్ల పరిసర ప్రాంతాలు దుర్వాసనతో కమ్ముకుపోయాయి. మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు పరిశుభ్రతపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలువలలో చెత్త పేరుకుపోవడంతో నీరు నిల్వై దోమలు పెరిగే పరిస్థితి ఏర్పడిందని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది. "పట్టణ ప్రగతి పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నా, మౌలిక సదుపాయాలే అందించలేకపోతున్నారు" అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇండ్లలో నిల్వ ఉన్న చెత్త కోసం మున్సిపాలిటీ వాహనం కూడా సక్రమంగా రావటం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే కాలువలను శుభ్రం చేసి, చెత్త తొలగింపును క్రమబద్ధీకరించాలని, వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలు వేయాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 14( నినాదం) :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం రాశులను, రికార్డులను, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రికార్డుల ద్వారా తనిఖీ చేసి తెలుసుకున్నారు. వచ్చిన ధాన్యాన్ని సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు పంపించాలని, ఎక్కడ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఈ రబీలో ధాన్యం కొనుగోలుకుగాను, జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 286 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు ఇబ్బందులు సృష్టించకుండా మిల్లర్లతో సీజన్ కు ముందే మాట్లాడడం జరిగిందని, అలాగే ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని, ధాన్యం విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు వెంటనే దించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు మిల్లులలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఒక అధికారిని నియమించడం జరిగిందని, సాంకేతిక సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ధాన్యంలో తూకం, తాలు, తరుగు వంటి సాంకేతిక సమస్యలు వచ్చినట్లయితే ఈ బృందం తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీ చేసిన అనంతరం ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని ధాన్యం ఉన్నట్లయితే వాటిని తూర్పారబట్టించడం, తేమలేకుండా ఎండపెట్టించడం వంటివి జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తి లోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహంలో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్

### ఎస్పీఉట్కూరు ఎస్ సి.బాలుర వసతి గృహం పరిశీలన

### విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి





**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 14, (నినాదం):** నారాయణపేట జిల్లా, ఉట్కూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు వసతి గృహంలోని బాత్రూమ్‌లు, నివాస గదులు, వంటశాల తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు బాత్రూమ్‌లను ప్రతిరోజూ సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి దినచర్య గురించి తెలుసుకుని, చదువుపై దృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక మానసిక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వంటల నాణ్యత, ఆహారపు మెనూ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం పోషకాహారంతో కూడి ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని తెలిపారు. క్రమశిక్షణతో జీవనం గడిపితే జీవితంలో విజయాలు సాధించవచ్చని చెప్పారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎస్. ఎ. రైటింగ్, లో పాల్గొన్న పిల్లలకు ప్రైజ్ లు డిస్ట్రిబ్యూషన్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఉట్కూరు సర్పంచ్ రేణుక, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ రవి ఏ ఎస్ డబ్ల్యు పరమేశ్, వెంకటేశ్ వార్డెన్, సి.ఐ.ఎస్.ఐ.సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# సోన్ గ్రామంలో ఘనంగా"అరైవ్ అలైవ్ కార్యక్రమం

### పాల్గొన్న రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఐపీఎస్:

### ట్రాఫిక్ నియమాలు పాటించండి: ప్రాణాలను కాపాడండి:

### రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఐపీఎస్

**నిర్మల్ ప్రతినిధి, సోన్: ఏప్రిల్ 14 (నినాదం):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్మల్ జిల్లా సోన్ గ్రామంలో ఘనంగా రోడ్డు భద్రత కార్యక్రమం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ హాజరయ్యారు. డీజీపీ సోన్ గ్రామానికి చేరుకోగానే ఆదివాసీ సోదరులు డప్పు చప్పుళ్ల మధ్య గుస్సాడి నాట్య ప్రదర్శన నడుమ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా, రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ కలిసి సోన్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా దాదాపు 500 మంది గ్రామస్తులకు రోడ్డు భద్రతపై ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. ఇందులో భాగంగా అరైవ్ అలైవ్ బ్రోచర్లను విడుదల చేసి సందేశమిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాల పై రాష్ట్ర డీజీపీ గారు అక్కడున్న ప్రజలతో, అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని హెచ్చరించారు. రాష్ట్రంలో అధిక శాతం మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లనే జరుగుతున్నాయని, ఇది ఆందోళనకరమని అన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, డిపిఓ శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఎంవిఐ మహేందర్,జిల్లా పోలీసు అధికారులు, ఇతర అధికారులు, సర్పంచ్ వనజ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



# విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

### జెట్పి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 14: (నినాదం ) :** భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల ను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్క ర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహ న కలిగి ఉండాలని తెలిపారు.

రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
15 ఏప్రిల్
2026

# భైంసాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ , మున్సిపల్ చైర్మన్ తుమ్మొల్ల దత్తాత్రీ

**నిర్మల్ ప్రతినిధి, భైంసా : ఏప్రిల్ 14 (నినాదం):** డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమ్మొల్ల దత్తాత్రీ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లతో చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, బైంసా పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను త్వరలోనే ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించనున్నట్లు స్పష్టం చేశారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...



**దమ్మపేట, ఏప్రిల్ 14(నినాదం):** మండలంలో పలు చోట్ల భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ, పాల్వంచ డీఎస్ సతీష్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, నేటి సమాజంలో వివక్షలకు తావులేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం మనందరి బాధ్యతని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నినాదం):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, తోకల శ్రీనివాస్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "సమసమాజ స్థాపన కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారు. జాతి నిర్మాణంలో ఆయన అందించిన సహకారం అపూర్వమైనది. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఆ మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ఆయన అందించిన స్ఫూర్తికి ఈ దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది," అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్,అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు బీజేపీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు, స్థానిక ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

**జగిత్యాల, ఏప్రిల్ 14 (నినాదం):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో మంగళవారం స్వామివారి సన్నిధిలో భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి సుదూర ప్రాంతాల నుండి కొండకు చేరుకున్న భక్తులు కోనేరులో స్నానమాచరించి క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



**కొబ్బరికాయ కొట్టేందుకు పైసలే...**

స్వామి వారి సన్నిధిలో దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా కొబ్బరికాయల కాంట్రాక్టర్ తీరు రోజురోజుకు మితిమీరి పోతుంది ఆలయ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తో కొబ్బరికాయలు కొట్టే స్థలంలో డబ్బులు ఇవ్వనిదే కొబ్బరికాయ పగిలే పరిస్థితి లేకపోలేదు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించు కోవడానికి కొబ్బరికాయ కొట్టే అవకాశం స్వామివారి సన్నిధిలో భక్తులకు అవకాశము లేకుండా పోయింది. కొబ్బరికాయ కొట్టేందుకు కాంట్రాక్టర్ కు సంబంధించిన కూలీలు భక్తులకు అవకాశం కల్పించకపోగా దీనికి తోడు ఒకదానికి రూ 10 నుండి పైపైగా ఇష్టం వచ్చిన రీతిలో డబ్బులు వసూలు చేస్తూ భక్తుల కొబ్బరికాయల నుండి వచ్చే నీరు గ్లాస్ కు రూ 20 నుండి 30 రూపాయల వరకు ముక్కుపుండి వసూలు చేస్తున్నారు. అధికారులు మాత్రం దేవాలయ మైకు ద్వారా భక్తులు ఎక్కడ గాని ఇలాంటి టికెట్ లేని రుసుం చెల్లించరాదని హెచ్చరించిన సదరు కాంట్రాక్టర్ కూలీలు మాత్రం తగ్గేదేలే అన్న రీతిలో వసూళ్లకు పాల్పడుతున్నారు దీని ద్వారా భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నామని ఆవేద వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ నిబంధన మేరకే పని చేయాలని భక్తులు కోరుతున్నారు.



# ముల్కనూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 14 (నినాదం)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయంతి కమిటీ చైర్మన్ కొలుగురు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన పోరాట ఫలితంగా నేడు దళితులు, అనగారిన వర్గాల ప్రజలు సమాజంలో హక్కులు సాధించగలిగారని పేర్కొన్నారు. అంబేద్కర్ అనేక అణచివేతలు, అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను సాధించి, దేశంలోని నిమ్న వర్గాల ప్రజలకు దిక్సూచిగా నిలిచాడని కొనియాడారు. అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కు విలువను గుర్తించి పీడిత వర్గాల ప్రజలు ఏకమై రాజ్యాధికారం సాధించినప్పుడే ఆయన ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను అవగాహన చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, కవ్వ లక్ష్మారెడ్డి, ముల్కనూర్ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, మాజీ సర్పంచులు మాడుగుల కొమురయ్య, మంగ రామచంద్రం, దళిత నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, బొల్లంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కార్మికుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు ఆదుకోవాలి

### కార్మికురాలి అంత్యక్రియలకు రూ. 20 వేల ఆర్థిక సాయం

### తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నినాదం):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలో సుదీర్ఘకాలం పారిశుద్ధ్య కార్మికురాలిగా సేవలందించిన పి. బాలమణి మృతి పట్ల తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మరణించిన కార్మికుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శాస్త్రిపురం దానమ్మ జోపిడి



ప్రాంతంలోని పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లో గత 15 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న పి. బాలమణి (50) మంగళవారం ఉదయం అకస్మాత్తుగా మరణించారు. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన ఆమెకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న జైపాల్ రెడ్డి వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి, బాధితురాలి కుటుంబానికి తక్షణ సాయం అందించాలని కోరారు. జైపాల్ రెడ్డితో పాటు శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు విక్రమ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్, సాయిలు, రాజు తదితరులు పెద్ద షాపూర్ గ్రామానికి వెళ్లారు. బాలమణి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమార్తెకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 20,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ"బాలమణి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం. దాన సంస్కారాలు పూర్తయిన తర్వాత, వారి కుటుంబంలో ఒకరికి మున్సిపల్ శాఖలో ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా కల్పించారు.

# అన్ని రంగాలలో సమానత్వం పాటించడమే అంబేద్కర్‌కి ఘన నివాళి

### టీఎన్ జీఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం) :అన్ని రంగాలలో సమానత్వాన్ని పాటించినప్పుడే ఆ మహనుభావునికి ఘనమైన నివాళులని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, నగరంలోని పులాంగ్ చౌరస్తా లో గల కాంస్య విగ్రహానికి టీఎన్ జీఓ పక్షాన పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఈ మూడు ముఖ్య సూత్రాలే మన దేశ సర్వతోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. టీఎన్జీవో ఆధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా కార్యక్రమాలు చేపడుతూ, ఆ మహానుభావునికి ఆదర్శంగా ఉంటు, బాబాసాహెబ్ వారసులుగా కొనసాగుతూ, వారి ఆశయ సిద్ధికి పాటుపడతామని తెలియజేశారు. ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు బాబాసాహెబ్ జన్మదిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా కార్యాలయం లో బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు నిరంజన్ గౌడ్, స్వామి, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల జిల్లా పిఏసి కమిటీ సమావేశం

### ప్రజా బంగ్లాలో సమావేశం

### ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి.

### హాజరైన సభ్యులు ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

### గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం




**గద్వాల బ్యూరో ఏప్రిల్ 14 (నినాదం) :** జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల జిల్లా లోని ప్రజా బంగ్లాలో ఏర్పాటు చేసిన (పొలిటికల్ అఫ్పైర్స్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశానికి నాగర్ కర్నూలు పార్లమెంటు సభ్యులు మల్లు రవి ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం అని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా పిఏసి సభ్యులు డాక్టర్ మల్లు రవి,డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్,రాజీవ్ రెడ్డి గారం, సరిత తిరుపతయ్య, జయలక్ష్మి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, చిన్నిబాబు, షేక్షావలి ఆచారి, నాగ శిరోమణి., నల్లా రెడ్డి, జమ్మన్న, సులోచనమ్మ హాజరయ్యారు.

# అంబేద్కర్ అందరి నాయకుడు

### జయంతి వేడుకల్లో శివసేన రెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 14 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తి చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి. డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య ద్వారానే మనిషి తన స్వప్నాలను నెరవేర్చుకోగలడని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు ఎన్నో హక్కులు, అవకాశాలు లభించాయని గుర్తు చేశారు. అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ, సమన్యాయం, విద్య, మహిళా సాధికారత కోసం అంబేద్కర్ చేసిన సేవలు అపారమని అన్నారు. అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాకుండా అందరి నాయకుడని స్పష్టం చేశారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో శివసేన రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తోమలపల్లి గ్రామంలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.



# ఈ అభ్యాస్‌లో విద్యార్థుల ప్రతిభ..!




### రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన నాగర్ కర్నూల్ విద్యార్థిని.

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14 (నినాదం):** ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు గత నెల మార్చిలో ఐఐటి ఫౌండేషన్ పోటీ పరీక్షలు నిర్వహించగా నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కేంద్రానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వరుసగా మొదటి రెండవ మూడవ ర్యాంకులు సాధించారు. ఐదవ తరగతి విద్యార్థిని రిదా కరీమా మొదటి ర్యాంకు మూడవ తరగతికి విద్యార్థి మహమ్మద్ ఫైజాన్ రెండవ ర్యాంకు ఆరవ తరగతి విద్యార్థిని జె మేఘన మూడవ ర్యాంకు సాధించారు. హైదరాబాదులోని విద్య భవన్ లో12 వ రాష్ట్రస్థాయి అవార్డు ఫంక్షన్ నిర్వహించారు ఈ ఫంక్షన్ లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంస పత్రాలతో సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

బుధవారం, తెలంగాణ
15 ఏప్రిల్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అంబేద్కర్ జయంతి సందర్భంగా
## ర్యాలీ.. విగ్రహ ఆవిష్కరణ
### ఐక్యంగా ఉంటేనే సమాజంలో మార్పు సాధ్యం





**అశ్వాపురం, ఏప్రిల్ 14 (నినాదం):** అంబేద్కర్ జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, మాల జన సమితి మరియు పలు కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రజలు హాజరయ్యారు.ముందుగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువత, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. అనంతరం మణుగూరు-- కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఉన్న బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బి.ఆర్.ఎస్ మాజీ మండల అధ్యక్షులు కృష్ణార్జున్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు.యువత అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని, సమాజంలో మార్పు కోసం ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అశ్వాపురం నడిబొడ్డున ఏర్పాటైన ఈ విగ్రహం సామాజిక చైతన్యానికి, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**పాలేరు ఏప్రిల్ 14( నినాదం)**
నేలకొండపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో పరమపూజ్య బాబాసాహెబ్ డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
భారత రాజ్యాంగ నిర్మాతగా అందరికీ తెలిసిన డా. బి. ఆర్. అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త కూడా. 1923లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో డాక్టరేట్ కోసం ఆయన రాసిన 'ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ' పుస్తకం ఇండియా బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి దోహదపడింది. దేశంలో ఆర్బీఐ ఏర్పాటుకూ సహకరించింది. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆర్థిక దోపిడీ, భారతీయులను ఆర్థిక బానిసలుగా మార్చిన తీరును తన పరిశోధనలతో ప్రపంచానికి చాటారు. ఇవాళ ఆ మహనీయుడి జయంతి. గొప్ప ఆర్థికవేత్త అంబేద్కర్ అని బీఎస్పీ మాజీ జిల్లా కార్యదర్శి సూరేపల్లి మనోహర్ కొనియాడారు.

**అంబేద్కర్ బాటలో యువత నడవాలి..**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి ప్రధాన పొట్టి శ్రీరాములు సెంటర్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత అంబేద్కర్ బాటలో పయనించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేలకొండపల్లి మండల ఇంచార్జి ఉడుం నర్సింహారావు, బీఎస్పీ పైనంపల్లి గ్రామ అధ్యక్షుడు కుక్కల కనకరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఊటుకూరి రామారావు, రామిరెడ్డి, పగిడి కత్తుల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గూడవర్తి నాగేశ్వరరావు, చంద్రయ్య, రిహాబిలిటేషన్ ఆఫ్ గౌతమ బుద్ధ చక్రవర్తి సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, పలు రాజకీయ పార్టీల నేతలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి
## సందర్భంగా మొక్క నాటిన ఎంపీడీవో
### మహానేత ఆశయాలకు కట్టుబడి పచ్చని భవిష్యత్తు వైపు అడుగు



**అశ్వాపురం, ఏప్రిల్ 14 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణకు సంకల్పబద్ధతను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టే దిశగా ముందుకు సాగాలని సందేశం ఇచ్చింది. "సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలి" అనే అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో ముత్యాలరావు పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడు. ఆయన జీవితంలో ఎన్నో విజయాలు సాధించి, భారతదేశానికి శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో యూడీసీ పద్మావతి, కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం..
### నేలకొండపల్లి ఎస్సై,సంతోష్

**పాలేరు ఏప్రిల్ 14( నినాదం):** నేలకొండపల్లి,మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,135వ జయంతి కార్యక్రమాలను పురస్కరించుకొని నేలకొండపల్లి మండల కేంద్రంలో.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాసాని నాగేశ్వరావు గౌడ్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిసి సంఘ నాయకులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా నేలకొండపల్లి ఎస్సై సంతోష్ శీలం వెంకటలక్ష్మి నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నపూసల సీతారాములు యాదవ్ నేలకొండపల్లి మార్కెట్ యాడ్ చైర్మన్ వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి వునం బ్రహ్మయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి వెంకన్న మాజీ సర్పంచ్ నేలకొండపల్లి పగిడి కత్తుల ఈదయ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడవర్తి నాగయ్య సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులునెల్లూరి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కె.వి రెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎటుకూరి రామారావు



(సిపిఎం పార్టీ నాయకులు పాగర్తి సుధాకర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మారిశెట్టి వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి చావ కిరణ్ బీజేపీ రైతు సంఘం జిల్లా నాయకులు కాశ బోయిన అయోధ్య సిపిఐ పార్టీ మండల నాయకులు తోళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోల వెంకన్న ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బట్టపోతుల ప్రకాశం మాల మహానాడు జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పసుపులేటి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనీ విభిన్న మైన కులాలు, మతాలు,సాంస్కృతులు ఒక్క భారతదేశంలో మాత్రమే ఉన్నవని వీటి అన్నింటి యొక్క అస్తిత్వాన్ని కాపాడే విధముగా దృడమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని, ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా దేశములో కూడా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకునే విధానము పార్లమెంటు ద్వారా రాజ్యాంగం కల్పించాలని అందులో భాగంగానే ఇప్పటికి రాజ్యాంగమును 103 సార్లు పార్లమెంటు ద్వారా సవరణలు జరిగినాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భూక్య సుధాకర్ మాజీ సర్పంచ్ మంగాపురం తండ చెరువు నరసింహా రావు చెరుకుపల్లి రాజేష్ మాదిగ గుండెపంగు శ్రీకాంత్ మాదిగ రాయబారపు గురవయ్య కోడి రెక్కల వినోద్ వార్డు నెంబర్ నేలకొండపల్లి సోడేపంగు ప్రశాంత్ వడ్లమూడి హనుమంతరావు మాదిగ వడ్లమూడి ప్రసాద్ మాదిగమాదాసు ఆనంద్ మాదిగ బిఆర్ఎస్ సోషల్ మీడియా పగిడి కత్తుల జస్వంత్ గుండెపంగు క్రాంతి రమేష్ రాంబాబు పగిడి కత్తుల వినయ్ బొనిగల భార్గవ్ పగిడికత్తుల సాలయ్య నవిలే శ్రీను బొడ్డు శ్రీను ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**వికారాబాద్, ఏప్రిల్ 14(నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా పోలీస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కోటపల్లి మండలం కరన్ కోట్ లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రదీప్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు హాజరై, అంబేద్కర్ విగ్రహాల కు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. సమసమాజ స్థాపన కోసం పరితపించిన విశ్వమానవుడని అభివర్ణించారు. నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు అంబేద్కర్ క్రమశిక్షణను, పట్టుదలను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కులు లభిస్తున్నాయని, ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా అందరూ సమానమే అనే సూత్రాన్ని తప్పకుండా పాటించాలనీ రాజ్యాంగ పరిరక్షణలో నిబద్ధతతోనడుచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీ ఐ లు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఐ , శ్రీశైలం, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడటమే
## అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి





### • సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం):** సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను సిపిఎం పార్టీ షాపూర్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుత్బుల్లాపూర్ మండల సెంట్రింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ బస్ స్టాప్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పిల్లలకి నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే మేధావులను పాలకులు అణిచివేస్తున్నారని, అంబేద్కర్ సమీకరించు బోధించు పోరాడు అనే నినాదాన్ని నేడు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దేశంలో కుల అసమామతలు మతాల మధ్య ఘర్షణ లు నేటికీ కొనసాగు ఉన్నాయని మహిళల హక్కులు కాలరాయపడుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అనేక హక్కులు నేడు హరించబడుతున్నాయని హక్కుల సాధన కోసం నేటి తరం నడుం బిగించాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించబడిన విద్య వైద్యం ఉపాధి అవకాశాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం, నర్సింలు, దుర్గా నాయక్, వీరేష్, కే శీను, మధు, చంద్రకాంత్, మారుతి, శ్రీశైలం, కనకయ్య, జగన్, దిగంబర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో అందరు నడవాలి



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 14 (నినాదం):** డాక్టర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్న సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం. మంగళవారం సంగారెడ్డి జిల్లా పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా బీసీ సంక్షేమ సంఘంనివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు ప్రభు గౌడ్ ప్రధాన కార్యదర్శి పార్వతికృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ఉపాధ్యక్షులు కవేలి ఆంజనేయులు జగ్గా సింగ్ జిల్లా కార్యదర్శి సుధాకర్ గౌడ్ శ్రీనివాస్ సుధాకర్ శ్రీనివాస్ ప్రవీణ్ యాదగిరి జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ బీసీ జేఏసీ కన్వీనర్ కుమ్మరి సాయిలు మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి వీరమని వర్కింగ్ ప్రెసిడెంట్ మానసఅధికార ప్రతినిధి మంగ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగభూషణం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ప్రభు గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహానుభావుడు రాజ్యాంగ రచించిన మహా నాయకుడు అందరికీ సమానత్వం కోసం పాటుపడిన వాడు ఆయన అడుగుజాడల్లో అందరు నడవాలని కోరారు.

## రాజ్యాంగ నిర్మాత
## బాబాసాహెబ్ అంబేద్కర్



**పాలేరు ఏప్రిల్ 14( నినాదం):** భారతరత్న, భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం,సందర్భంగా పైనంపల్లి,చెరువుమాదారం భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ... యువత ప్రతీ ఒక్కరూ బాబా సాహెబ్ అడుగు జాడల్లో నడవవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామక్రిష్ణ, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ,కొడమగుండ్ల స్వామిదాస్, తంగెళ్ళ సతీష్, గెల్లా చక్రపాణి, పిట్టల సూరిబాబు, మూడు రమేష్, కారంగుల వీరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## కోతుల సంచారంతో
## ఆందోళన చెందుతున్న ప్రజలు
### కోతుల బెడద నుండి కాపాడాలని ప్రజల విజ్ఞప్తి



**చేర్యాల, ఏప్రిల్ 14, (నినాదం):** చేర్యాల పట్టణంలో రోజురోజుకు కోతుల బెడద అధికం అవుతుంది. కోతులు ఇంట్లోకి వచ్చి ఆహార పదార్థాలను పాడు చేస్తున్నవి. ఇంటి పైన పడుకొని రాత్రి వేళల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంటి పైన ఆరబెట్టిన ధాన్యాలను పాడు చేస్తున్నవి. రోడ్డుపైన వెళ్లే వారిని వెంబడించి కరుస్తున్నవి. ఎందరో గాయలపాలై హాస్పిటల్లలో చేరి చికిత్స పొందారు. ఈ వాడ ఆవాడ అని కాకుండా చేర్యాల మొత్తం కోతులు వ్యాపించి ఉన్నవి. కోతులను చూస్తే మహిళలు, చిన్నపిల్లలు ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ వెళుతున్నారు. వ్యాపార షాపులలో, పండ్ల షాపులలోకి వెళ్లి పదార్థాలను పాడు చేస్తున్నాయి. కోతులను పట్టుకుని ఊరు బయట వదిలిపెట్టాలని ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ ప్రజలను, ప్రాణాలను కాపాడి గాయాల పాలు రాకుండా కోతుల బారి నుండి రక్షించాలని కోరుతూ, చైర్మన్, కౌన్సిలర్లు , మున్సిపల్అధికారులు దృష్టిపెట్టి కోతుల బారి నుండి రక్షించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి
### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, ఏప్రిల్ 14 (నినాదం):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి సమానత్వం. సామాజిక న్యాయం. ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడని. అనుగారిన వర్గాలకు ఆత్మ గౌరవం తీసుకువచ్చిన యుగపురుషుడని మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు అన్నారు.అంబేద్కర్ ఒక 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లో అంబేద్కర్ విగ్రహం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా హనుమంతరావు కేక్ కట్ చేసి అందరికీ పంచి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, సీఎల్ యాదగిరి, నిమ్మ అశోక్ రెడ్డి, రాజయ్య, నాగేశ్వరరావు, అశోక్, నిర్మల, సుధాకర్ రెడ్డి, గణేష్, ఇసాక్ బాయ్, కార్యకర్తలు అంబేద్కర్ నగర్ కాలనీ యువజన సంఘం నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.

## వాడవాడలా అంబేద్కర్
## జయంతి వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 14 (నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఓల్డ్ ఆల్వాల్ కొత్తబస్తీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిబాబు, టిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, శరణ్ గిరి, అరవింద్, సాజిత్, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 15
ఏప్రిల్ 2026

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..!

-సమాన హక్కుల సాధనకు అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకం

-బుర్ర శ్రీనివాస్ గౌడ్, జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**హుస్నాబాద్ ఏప్రిల్ 14(నినాదం):**-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమానమైన న్యాయం జరగాలని కోరిన ఏకైక వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా దేశ గమనాన్ని మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విజ్ఞానానికి, పోరాటానికి నిలువెత్తు రూపంగా ఆయన నిలిచారని తెలిపారు. సమాజంలోని అసమానతలను రూపుమాపి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.నేటి యువత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆసియా సాధనకనుగుణంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

**-పారిశుద్ధ కార్మికుల సన్మానం, మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్**



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం):**
తిమ్మాపూర్ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ మహాత్మా నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్రతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఇదే సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన చింతం శ్రీనివాస్‌ను రామకృష్ణ కాలనీ బీజేపీ నాయకులు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రైవేట్ బస్సు యజమాని అరాచకం

–జీతం అడిగినందుకు డ్రైవర్‌పై దాడి



**హుస్నాబాద్ ఏప్రిల్ 14 (నినాదం);**
పని చేసిన కాలానికి వేతనం అడిగినందుకు ఓ ప్రైవేట్ బస్సు యజమాని కనికరం లేకుండా డ్రైవర్‌పై భౌతిక దాడికి దిగిన ఘటన హుస్నాబాద్ పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. పాక రాంప్రసాద్ అనే వ్యక్తి స్థానిక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తుండగా, అతనికి గత కొంతకాలంగా రావాల్సిన జీతం బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. తన కుటుంబ అవసరాల నిమిత్తం మంగళవారం యజమానిని జీతం ఇవ్వాలని కోరగా, దానికి నిరాకరించిన యజమాని రాంప్రసాద్‌పై దుర్భాషలాడుతూ అకారణంగా దాడికి పాల్పడి గాయపరిచారు. ఈ విషయం తెలుసుకున్న తోటి ప్రైవేట్ డ్రైవర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితుడికి అండగా నిలిచి ఆందోళన చేపట్టారు. కష్టపడి పనిచేసే కార్మికులపై ఇలా గూండాల్లా దాడి చేయడం సరికాదని, తక్షణమే దాడికి పాల్పడిన యజమానిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, రాంప్రసాద్‌కు రావాల్సిన పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, కార్మికుల పట్ల యజమానులు తమ వైఖరిని మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ ఘటనపై పోలీసులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఈ నిరసనలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని డ్రైవర్ల సంఘం నేతలు స్పష్టం చేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**హుస్నాబాద్ ఏప్రిల్ 14 (నినాదం);-**
హుస్నాబాద్ స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ కార్యాలయ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. కులమతాలకు అతీతంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లివిరిసినప్పుడే అంబేద్కర్ కలలుగన్న నవభారత నిర్మాణం సాధ్యమవుతుందని, ఆయన చూపిన బాటలో నడుస్తూ పేద ప్రజలకు సత్వర సేవలు అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ చేసిన త్యాగాలను, ఆయన మేధస్సును స్మరించుకున్నారు.

## చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు అంబేద్కర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం):**
బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సందర్భంగా 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామం, పోస్ట్ ఆఫీస్, పైప్ లైన్ రోడ్డు ప్రాం తాలలో నిర్వహించిన కార్యక్రమాలలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని, చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, బేకు మోహన్, వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్దిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, మాధవ రావు, వీరంశెట్టి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**విద్యతోనే సామాజిక మార్పు..**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**

**పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కలిసి కృషి చేయాలని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ తెలిపారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్ జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేస్తూ రాజ్యాంగ నిర్మాతను తలుచుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించి ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలో అపర మేధావిగా పేరు పొందారని సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్ తన సేవలు నా దేశానికే ఉపయోగపడాలని ఒక దృఢ సంకల్పంతో భారతదేశానికి వచ్చి తన సేవలను అందించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి అన్ని వర్గాలకు మేలు చేసేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే మనం ఈరోజు స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నామని వారి ఆశయాలను కొనసాగిస్తూ మనమందరం ముందుకు పోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగ పాణి మొలుగూరి సదయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న మండల అధ్యక్షుడు పరశు రామారావు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చందా రాజు మాచర్ల రాజు దిడ్డి రాము ఏగిత అశోక్ యాట్ల అశోక్ మైనార్టీ నేత మహమ్మద్ సజ్జు జిల్లా నాయకులు సాయిని రవి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి యూత్ కాంగ్రెస్ నాయకులు బుడిగ శ్రీకాంత్ మహిళా కాంగ్రెస్ నేత పిడుగు భాగ్యలక్ష్మి నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం మైనార్టీ నాయకులు సలీం పాషా ఎగ్గని శ్రీనివాస్ దేశిని సదానందం పిట్టల రమేష్ ఎలగందుల శ్రీహరి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు

## అక్కన్నపేట మండలంలో నాటు సారా కేంద్రాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు..



**హుస్నాబాద్ అక్కన్నపేట ఏప్రిల్ 14( నినాదం);**-సిద్దిపేట జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు మంగళవారం తెల్లవారుజామున జిల్లా టాస్క్ ఫోర్స్ మరియు హుస్నాబాద్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా భారీ దాడులు నిర్వహించారు. అక్కన్నపేట మండలం పరిధిలోని మల్చెరువు తండా, దుబ్బతండా, కపూర్ నాయక్ తండా గ్రామాల్లో ఉన్న నాటు సారా తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడులలో సుమారు రెండు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని పోలీసులు పారబోశారు. అలాగే సారా తయారీకి ఉపయోగించే పాత్రలను, ఇతర సామగ్రిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ దాడులలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ (ఐఖీ) సీఐ శ్రీ కె. శ్రీధర్, ఎస్సైలు సరిత, దామోదర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా తయారు చేయడం, రవాణా చేయడం లేదా దానికి కావాల్సిన ముడి పదార్థాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

**-అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి..**

**-బిజెపి మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం):**
బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కోరపెల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద అన్ని గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు చే అంబేద్కర్ జయంతి ఉత్సవాలని అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అందుకే ప్రజలందరూ నరేంద్ర మోడీని ఆశీర్వదిస్తున్నారని అంబేద్కర్ నరేంద్ర మోడీకి స్ఫూర్తి దాత అని రమేష్ యాదవ్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ నేటి యువత ముందుకు సాగాలని భారత రాజ్యాంగాన్ని గౌరవించినప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళులు అర్పించినట్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల గణపతి, సంపెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, పుల్లూరు ఈశ్వర్, సర్పంచులు శ్రీధర్, కెవిడే కుమార్ స్వామి, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పోలింగ్ బూత్ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ బాటలో ముందుకు సాగుతాం

**-అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**

**-జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం ):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం మరియు నగరంలోని కోర్ట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తదితర నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కోర్ట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమం తర్వాత ప్రజలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి మహిళలు, కార్మికుల హక్కుల కోసం విశేష కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, అవకాశాలు ఉన్నప్పటికీ దేశ సేవ కోసం భారత్‌కు తిరిగి వచ్చి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఉన్నత విద్య అందించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, మల్లికార్జున రాజేందర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మడుపుమోహన్, ముత్యం శంకర్ గౌడ్, వరాల నర్సింగం, ఆకుల నరసయ్య, పర్వత మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి,వెన్న రాజమల్లయ్య,గడ్డం విలాస్ రెడ్డి, విక్రమ్ సికిందర్, పడాల అజయ్ గౌడ్, అన్నమనేని నరసింహారావు, బొబ్బిలి విక్టర్,భాకరాపు శివయ్య, కల్వల రామచందర్ , దిండిగాల మధు, అహమ్మద్ అలీ, కామ్ రెడ్డి రామ్ రెడ్డి ,బత్తిని చంద్రయ్య గౌడ్, వీర దేవేందర్, సరిల్లరతన్ రాజు, ముక్క భాస్కర్, లైక్, కరీం, నాగుల సతీష్, ఊకంటి రవీందర్ రెడ్డి, కోడూరు రవీందర్ గౌడ్, జీడి రమేష్, అమీర్, తోట అంజయ్య, వసీం, నూనె గోపాల్ రెడ్డి, అస్తపురం తిరుమల, చింతల్ కిషన్, జొన్నల రమేష్, కాంపల్లి కీర్తి కుమార్, నవీన్ యాదవ్, పిట్టల రవి, ఇమ్రాన్, కిషన్ రెడ్డి, సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**మానవత్వం చాటుకున్న సహచర ఉద్యోగులు**



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం):**
హుజురాబాద్ ఏరియా ఆస్పత్రి లో సెక్యూరిటీ గా పనిచేస్తున్న సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి హాస్పిటల్ యాజమాన్యం తమవంతు ఆర్థిక సహాయం కింద 25000 రూపాయలను నరేష్ భార్యకు సోమవారం సిరిసేడు గ్రామం లో అందచేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన సహచర ఉద్యోగులు ఆస్పత్రి సిబ్బంది. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా సహచర సిబ్బంది సహకారంతో వారి కుటుంబానికి 25వేల రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పి స్వాతి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ నారాయణరెడ్డి ఆర్ఎంవో ప్రసాద్ ఫార్మసిస్ట్ భాస్కర్ స్వరూప భారతి ఎస్తేరా పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాండు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14 (నినాదం) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని వివిధ ప్రాంతాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి లోని ఎస్సీ కాలనీ రాజీవ్ గాంధీ నగర్ ప్రగతి నగర్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన రా అంబేద్కర్ జయంతి వేడుకలలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ యాలను పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడిచి సుప రిపాలన అందించాలని సూచించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు

## టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం) :**
తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకు ఓటుహక్కు కల్పించిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొన్న సామాజిక అన్యాయాల మధ్య కూడా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వారికి ఉన్నత స్థానాలు అందించే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా, మహిళ ఒకరు దేశ ప్రధానమంత్రిగా ఎదగగలిగిన పరిస్థితిని రాజ్యాంగం సృష్టించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ, అది ఆమోదం పొందలేదని అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆ భావనను అమలు చేసి మహిళా హక్కులకు బలం చేకూర్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల మైదానంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చిన్నారుల ఆటపాటలతో దద్దరిల్లిన మైదానం

ఆకట్టుకున్న మిట్టపల్లి సురేందర్ పాటలు

భారీగా తరలివచ్చిన ప్రజలు

కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..



జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం) జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మునిసిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు.జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైదానంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మొదట జాతీయగీతం (జనగణనమన) తెలంగాణ రాష్ట్ర గీతం (జయజయహే తెలంగాణ) గీతాలు ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమనికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారు,సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ వారి బృందం ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన వారికి కనుల విందు చేశాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అంబేద్కర్ కేవలం దళిత వర్గానికే మాత్రమే చెందినవారు కాదని ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కూడా వారు రాసిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే తెలంగాణ సాధించుకున్నాం అని తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టణం లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన అంబేద్కర్ జీవిత చరిత్ర వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ పట్టణ ప్రజలు వివిధ గ్రామాల సర్పంచులు కుల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

